అంబా భవానీ లిఫ్టుతో బీళ్లు సస్యశ్యామలం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

నేరేడుగొమ్ము(చందంపేట), మార్చి 9 : అంబా భవానీ లిఫ్టు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం మండలంలోని చిన్న మునిగల్ పరిధిలో గల గోపాలస్వామి (గురునానక్) ఆలయంలో బావోజీలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబా భవానీ లిఫ్టు పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరలోనే పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ లిఫ్టు పూర్తయితే చిన్న మునిగల్, పెద్దమునిగల్, బచ్చాపురం, బుగ్గతండా, మోసంగడ్డతండాల్లో సుమారు 3వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. గోపాలస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో పూజారి కేతావత్ పూల్‌సింగ్ బావోజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కాముల వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, పీఏసీఎస్ చైర్మన్ కొండ్రపల్లి శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీలు బిక్కునాయక్, యుగేంధర్‌రెడ్డి, వెంకటయ్య, పాపానాయక్, రాంసింగ్‌నాయక్, హరికృష్ణ, నాయకులు సుజిత్‌యాదవ్, సుభాశ్‌నాయక్, సోమాణినాయక్, యాదయ్య, బాబురాం, రమేశ్‌నాయక్, జైపాల్‌సింగ్, రూప్లానాయక్, మకట్‌లాల్ పాల్గొన్నారు.

18నుంచి రేగట్టెలో భవానీ శంకర స్వామి జాతర

జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాలక మండలి సభ్యులు

నల్లగొండ సిటీ, మార్చి 9 : కనగల్ మండలం రేగట్టెలో ఈ నెల 18 నుంచి 21 వరకు భవానీ శంకర స్వామి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. శనివారం జాతర పోస్టర్ ఆవిష్కరించారు. 18న స్వామివారి కల్యాణం, 20న రథోత్సవం, నంది వాహన భాగవత నాటకం, 21న అగ్నిగుండాలు, శివసత్తుల పూజలు, త్రిశూలతీర్థం వసంతోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్పలతావెంకటేశం, ఆలయ చైర్మన్ గంజి చంద్రమౌళి, కార్యదర్శి దొమ్మాటి అంజయ్య, కోశాదికారి కర్నాటి శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న రమణారావు

నిడమనూరు, మార్చి 9 : పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులకు 100 మీటర్ల పరుగు పందేన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సిరిప్రగడ శ్రీనివాసశర్మ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతనబోయిన వెంకటయ్య, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్ కుమార్, చిత్రం మౌలిక్, సింధు, స్పందన, అనూష పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకిరేకల్, మార్చి 9 : నకిరేకల్ పట్టణంలోని వీటీకాలనీ, కాటమయ్యబజార్, రెహమత్‌నగర్, చీమలగడ్డ, పటేల్‌నగర్, సంతోష్‌నగర్, మూసీరోడ్డు, డాక్టర్స్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, శివాజీనగర్, విద్యానగర్, తాటికల్ రోడ్డు, మున్సిపల్ ఆఫీస్, రఘురామ థియేటర్ ఏరియా, సూర్యనగర్ ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సాయిగణేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తీగలకు తగిలే చెట్లను కొట్టనున్నందున ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : సీఐ

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

శాలిగౌరారం, మార్చి 9 : అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని శాలిగౌరారం సీఐ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్ఐ ఐలయ్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327966

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-AI

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-AII

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Fees తో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

ఘనంగా రామలింగేశ్వరుడి రథోత్సవం

● శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మార్చి 9 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి అనుబంధ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. శనివారం ఉదయం నిత్యహవనం, శివపంచాక్షరీ జపం, నందీశ్వర పారాయణాలు, పంచసూక్త పఠనం, మూలమంత్ర జపాలు, వివిధ పారాయణాలు పఠించారు. అనంతరం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్వయంభూ పరమశివుడికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణికులు, పురోహితులు అత్యంత వైభవంగా జరిపారు. రాత్రి పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరుడు దివ్య విమాన రథోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. శివాలయం ప్రాకారంలో స్వామివారి దివ్య విమాన రథాన్ని వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలతో అలంకరించారు. పట్టువస్త్రాలు, బంగారు, వెండి, ముత్యాల ఆభరణాలతో స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక సేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవను వేదమంత్ర పఠనాల నడుమ ప్రధానాలయంలో ఊరేగించి దివ్య విమాన రథం వద్ద ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దిన పురోహితులు, అర్చక బృందం రథాంగ బలి, దిష్టికుంభ పూజలను శైవాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. అనంతరం దివ్య విమాన రథంపై కల్యాణమూర్తులు శివపార్వతులను పూజారులు అధిష్ఠింపజేశారు. వేదమంత్రాలతో అర్చకులు రథాంగ హోమం నిర్వహించి వేద పారాయణాలు, మూలమంత్ర జప పఠనాలతో హారతి నివేదించారు. అనంతరం రథాంగరూఢుడైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి దివ్య విమాన రథాన్ని శివాలయ ప్రాకార మండపంలో మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ రామకృష్ణారావు, డీఈఓ దోర్భల భాస్కర్‌శర్మ, శివాలయ ప్రధానార్చకుడు గౌరీభట్ల నరసింహరాములు శర్మ, ప్రధాన పురోహితుడు గౌరీభట్ల సత్యనారాయణశర్మ, అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు.

వైభవంగా తిరు వీధిసేవ..

లక్ష్మీనరసింహస్వామివారి తిరువీధి సేవోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానాలయంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి సేవోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల కోరిక మేరకు స్వామివారిని గరుఢ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి జోడు సేవగా తిరుమాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు సేవలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి అరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా ముస్తాబు చేసి గజ వాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో కల్యాణోత్సవ సేవను ఊరేగించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణ తంతును జరిపారు. కల్యాణమూర్తులను ముస్తాబు చేసి భక్తులకు అభిముఖంగా అధిష్ఠించి నిత్య కల్యాణ తంతును నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులు సువర్ణ పుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. నాలుగు వేదాలు స్వామివారికి పారాయణం చేసి, స్వామివారి స్వస్తి మంత్రార్థ వంటి మంత్రాలతో శాంతింపజేశారు. నక్షత్ర హారతిని ఇచ్చి స్వామివారిని కొలిచారు. రాత్రి స్వామివారికి తిరువారాధన, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు, క్యూ కాంప్లెక్స్, ప్రసాద విక్రయశాల, పార్కింగ్ ప్రాంతాలు సందడిగా మారాయి. సుమారు 15వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.28,00,487 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.రామకృష్ణారావు తెలిపారు.

కనులపండువగా శివపార్వతుల కల్యాణం

● పలు ఆలయాల్లో నిర్వహణ ● వందలాదిగా తిలకించిన భక్తులు

నిడమనూరు : ముప్పారంలో పార్వతీ రామలింగేశ్వర స్వామి ఊరేగింపులో పల్లకీ మోస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

దామరచర్ల, మార్చి 9 : శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. శివపార్వతులను ఆలయ ఆవరణలోని కల్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణతంతు జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధయ్య, ఈఓ మృత్యుంజయ శాస్త్రి పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : మండలంలోని చిరుమర్తిలో గల వరాల సోమేశ్వరస్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి గ్రామంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. స్వామివారి కల్యాణానికి సినీ డైరెక్టర్ ఎన్.శంకర్-మాధవి దంపతులు హాజరై స్వామివారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గజ్జి మధుసూదన్, అమృతవల్లి, గంటెపంగ యాదయ్య, ముదిరెడ్డి దేవేందర్‌రెడి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్సీ

నిడమనూరు : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని ముప్పారం పార్వతీరామలింగేశ్వరాలయాన్ని శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ సుంకి మల్లప్ప ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సైతం ప్రత్యేక పూజలు చేశారు. మేరెడ్డి చెన్నకిష్టారెడ్డి, ఎంపీటీసీ నాగేంద్రానారాయణ, సైదులు, హన్మయ్య, సత్యనారాయణ, కోటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలను గౌరవవించడం మన సంప్రదాయం

● పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

మహిళలను సన్మానిస్తున్న పెన్షనర్స్ సంఘం నాయకులు

రామగిరి, మార్చి 9 : సృష్టికి మూలం స్త్రీ అని, అలాంటి మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మండలాధ్యక్షుడు గజవెల్లి సత్యం అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండలోని సంఘం కార్యాలయంలో మహిళలను సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను సత్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, నాయకులు కృష్ణయ్య, శేషారెడ్డి, శ్రీశైలం, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరికి చేరిన బీసీ మహాపాదయాత్ర

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : చట్ట సభల్లో బీసీ వాటా సాధన కోసం కొనసాగుతున్న మహా పాదయాత్ర తొమ్మిదో రోజు శనివారం భువనగిరికి చేరింది. తెలంగాణ ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఏఐసీసీ నాయకులు కేతురి వెంకటేశ్, ఎంబీసీ సంచార జాతుల సమాఖ్య నాయకులు పాండు వంశరాజులు, జల్సావంత్‌గిరి మందుల, సినీ నటుడు, నవ సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ మహాపాదయాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీ వాటా కోసం చేస్తున్న పోరాటం న్యాయమైందేనని, వాటా సాధించే వరకూ అండగా ఉంటామని తెలిపారు.

డీఎస్సీతోపాటు టెట్ నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం నాయకుడు లింగంగౌడ్

మిర్యాలగూడ, మార్చి 9 : డీఎస్సీతోపాటు టెట్ పరీక్ష నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడం సంతోషకరమని, ఎన్‌సీఈఆర్‌టీ ప్రకారం టెట్‌ను ఏడాదికి ఒకసారి నిర్వహించాలని, టెట్‌లో ఉత్తీర్ణత లేకుంటే టీచర్ ఉద్యోగ పరీక్షలు రాసేందుకు అనర్హులని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టెట్ నిర్వహించాలని కోరారు.

నేడు మంత్రి పర్యటన

చందంపేట(దేవరకొండ), మార్చి 9 : దేవరకొండ పట్టణంలో నేడు ఆర్‌అండ్‌బీ, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్‌నాయక్, యూనస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిండి చౌరస్తా నుంచి మైనంపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులను మంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి మంత్రి విరాళం

గుర్రంపోడు, మార్చి 9 : మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం రూ.లక్ష అందజేయగా, శనివారం తన నివాసంలో రూ.2 లక్షలు అందించినట్లు ఆలయ చైర్మన్ జాల పెదసత్తయ్య యాదవ్ తెలిపారు. మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

హాలియా, మార్చి 9 : విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని యాచారంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కట్ట పద్మ(50) తన ఇంటి ప్రహరీ గేట్ దిమ్మెలకు వీధి దీపాల కోసం విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. అదే గేట్ దిమ్మెకు బట్టలు ఆరేసుకునేందుకు జే వైర్ కట్టారు. ఈ క్రమంలో శనివారం ఉతికిన బట్టలను తీగపై ఆరేస్తుండగా విద్యుత్ వైర్ తేలి గేట్‌కు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అన్నదానం

మిర్యాలగుడ టౌన్, మార్చి 9 : మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వాసవీ వనిత, కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. డిస్ట్రిక్ ఇన్‌చార్జి భవానీ, రీజినల్ చైర్‌పర్సన్ పద్మావతి, జోన్ చైర్‌పర్సన్ రమాదేవి, డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పద్మావతి హాజరయ్యారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులు నవ సమాజ నిర్మాతలు

● జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 9 : విద్యార్థులు నవ సమాజ నిర్మాతలని బీఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోకెన్ ఇంగ్లిష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ షేక్ హమీద్ పట్టణ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, కాలిగ్రఫీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు పట్టణంలోని రెడ్డికాలనీలో శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడుతాయన్నారు. పరీక్షలు నిర్వహించిన హమీద్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేశ్, సలీం పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

గ్రామాల అభివృద్ధికి సహకారం అభినందనీయం

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు, మార్చి 9 : మండలంలోని కోతులారంలో రాజసభ్య సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ నిధుల నుంచి రూ.10 లక్షలు, కె.కేశరావు నిధుల నుంచి రూ.10 లక్షలు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధుల నుంచి రూ.10 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్‌కు, రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డీటీ నరేశ్, పీఆర్ఏఈ సతీశ్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, నాయకులు జాజుల పారిజాతా సత్యనారయణగౌడ్, నర్సింహగౌడ్, లోకేశ్, శేఖర్, జలంధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న నేస్తం సంస్థ సభ్యులు

'పది' విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు

నార్కట్‌పల్లి, మార్చి 9 : స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జాహ్నవి సమక్షంలో శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అనతంరం మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల మహిళా సిబ్బందిని సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేస్తం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టీజీ లింగంగౌడ్, ఫౌండర్ మేడి హరికృష్ణ, ఈసీ మెంబర్స్ నాగాచారి, షణ్ముఖాచారి, బండారు రాజ్యలక్ష్మి, దైద నాగరాజు, జక్కలి రాజశేఖర్, ఏటీపీ విద్యాసాగర్, పీఈటీ వీరబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రహోమంలో పాల్గొన్న భక్తులు

రామలింగేశ్వరుడి ఆలయంలో రుద్రహోమం

మర్రిగూడ, మార్చి 9 : మండల కేంద్రంలో భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం రుద్రహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని భక్తులు సతీసమేతంగా హోమంలో పాల్గొని పరమేశ్వరుడికి పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు చెర్కు శ్రీరామ్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎల్‌వీ శర్మ, సాయినాథ్ శర్మ, నాయకులు యాదగిరి, యాదయ్యగౌడ్, రఘు, వెంకటేశ్, ఆంజనేయులు, దినేశ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం బృందానికి చీరెలు అందజేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాంబాబుగౌడ్

కోలాట బృందం మహిళకు చీరెల పంపిణీ

మిర్యాలగూడ రూరల్, మార్చి 9 : మండలంలోని తడకమళ్లలో కోలాటం నేర్చుకునే మహిళా కోలాట బృందానికి అదే గ్రామానికి చెందిన నల్లగొండలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న బొమ్మగాని జానకిరాములుగౌడ్ శనివారం చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జానకి, వెంకటయ్య, యాదగిరి, దుర్గయ్య, రమేశ్, సాలమ్మ, దుర్గమ్మ, సునీత, ఆకాశ్, మోహన్‌గౌడ్, లింగారెడ్డి, నాగమణి, సైదమ్మ, మైబెల్లి పాల్గొన్నారు.